గౌరనీయ న్యాయమూర్తి శ్రీ. ఎస్.రవికుమార్

సివిల్ మిస్లేనియస్ నంబరు.30/2015

తీర్పు:

ఆంధ్ర ప్రదేశ్ ఎండౌమెంట్స్ ట్రిబ్యునల్, హైదరాబాద్ వారు ఓ.ఎ.సంఖ్య. 2862/2010 (పాత ఓ.ఎ.సంఖ్య.4/2009)లో తేది.24-11-2014 నాడు జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా ఈ అప్పీలు దాఖలు చేయబడెను.

2. హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ విధ్యాధరపురం, విజయవాడ. దీనిలో అప్పీలుదారు పెట్రోలు, డీజిల్ విక్రయ వ్యాపారము చేయుచున్నాడు.అప్పీలుదారు పేర్కొనిన ప్రకారము, సూట్ సంబంధిత ఆస్తిని అసలు యజమాని నుండి 1959వ సంవత్సరములో నెలకు 45 రూపాయలు అద్దె ప్రకారము 20 సంవత్సరములకు గాను లీజుకు తీసుకొని మరియు ఇంకా 20 సంవత్సరములకు పొడిగించే ఏర్పాటును కల్టెక్స్ ఇండియా లిమిటెడ్ వారిచే చేసుకొని, వారితో మిళితమై అప్పీలుదారు అదే వ్యాపారమును కొనసాగించుచున్నాడు. అప్పీలుదారు పేర్కొనిన ప్రకారము, దీనిలో ప్రతివాదికి షెడ్యూల్ ఆస్తి పై యాజమాన్య హక్కు లేదు. మరియు అప్పీలుదారు ఆక్రమణ-దారుడు కాదు. కాబట్టి ఆస్తి బదలాయింపు చట్టము ట్రాన్స్ ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్ లోని నిబంధనల క్రిందనే చట్ట విధానము ఉండును. ట్రిబ్యునల్ పి.డబ్ల్యు-1 ను ప్రతివాది తరపుననూ, ఆర్ డబ్ల్యు-1ను అప్పీలుదారు తరపుననూ పరీక్షించి, ప్రతివాది తరపున ఎగ్జిబిట్స్ పి1 నుండి పి.7 వరకు, మరియు ఎగ్జిబిట్స్ ఆర్.1 నుండి ఆర్.5 వరకు అప్పీలుదారు తరపుననూ గుర్తించి, అప్పీలుదారు యొక్క కధనము నమ్మలేదు. మరియు

అప్పీలుదారుని బయటకు పంపివేయుటకు ఒక నెల వ్యవధి నొసగుచూ, ఉత్తర్వును జారీ చేసెను. దీనితో, వ్యధ చెందిన అప్పీలుదారు అప్పీలును దాఖలు చేసెను.

3. అప్పీలుదారు తరపు న్యాయవాది తన వాదనలో, ప్రమాణ పత్రము తప్ప, ఆస్తి ప్రతివాదికి ఇచ్చినట్లు రుజువు చేయుటకు మరే ఇతర పత్రము లేదనియూ, అప్పీలుదారు చెప్పిన ప్రకారము అసలు యజమాని 1979వ సంవత్సరము తరువాత, 20 సంవత్సరములకు లీజు కాలమును పొడిగించెననియూ, అప్పీలు దారుని అక్రమణదారునిగా పిలుచుటకు, ప్రతివాదికి హక్కు లేదని పేర్కొనెను.

4. కానీ, కేసు మెటీరీయల్ పరిశీలనలో అప్పీలు-దారుని అభ్యంతరము ఒప్పు కొనదగినది కాదని తెలియును. ఎందుకంటే, పి.మోహన్ రావు అనే సాక్షిని, ప్రతివాది తరపు విచారించి, ఏడు పత్రములను గుర్తించిరి. ఎగ్జిబిట్ పి.1, బహుమతి దస్తావేజు, టిటిడి వారి పేరున ఆస్తి యొక్క అసలు యజమాని వ్రాయించి ఇచ్చెను. ఎగ్జిబిట్ పి.2 అట్టి ఆస్తిని స్వాధీన పర్చినట్లుగా తెలిపే రశీదు.

5. కేసు మెటీరీయలును చూడగా టీటీడీ వారు బహుమతి దస్తావేజును అంగీకరించిరని, ఆ తరువాత, లీగల్ నోటీసును అప్పీలుదారునికి జారీ చేయగా, అతని నుండి జవాబు లేదని తెలిసినది. సామా కుటుంబ సభ్యులు ఈ ఆస్థిని టీటీడీకి బహుమతి దస్తావేజును వ్రాయించి, తద్వారా ఆస్తిని టిటిడికి ఇచ్చి వేసి వారి, నుండి రశీదు పొందరని, ఎగ్జిబిట్స్ పి.3 మరియు పి.7 పత్రముల ద్వారా సుస్పష్టముగా తెలియుచున్నది. ఈ పత్రములు పరిశీలించిన ట్రిబ్యునల్ అప్పీలుదారుని కథనమును నమ్మనందున అతనిని తొలగించుటకు ఉత్తర్వు నోసిగిరి. ఇప్పుడు కూడా అదే అభ్యంతరమును అప్పీలులో తెలుపుటకు ఆతృత కనపర్చెను. ప్రతివాది షెడ్యూల్ ఆస్తిలో తనకు యాజమాన్య హక్కు కలదని తెలుపుటకు ఎలాంటి పత్రములు దాఖలు చేయలేదని చెప్పుటకు అప్పీలుదారు తన

గ్రౌండ్స్ లో  చూపలేదు ఈ అప్పీలు వేయుటకు అదే ముఖ్య కారణము. అనుబంధ రుజువును మామూలుగా చూచిన కూడా, అట్టి కారణము తప్పు అని స్పష్టముగా తెలియును. సరియైన చట్టబద్ధమైన యజమాన్యమును రుజువు చేసే పత్రములు గుర్తించబడెను. అందువలన అప్పీలును నమోదు చేయుటకు సరియైన కారణము లేవు. ముఖ్యముగా ప్రతివాది సంస్థ తరపున సాక్ష్యాధార పత్రముల గూర్చి, అప్పీలుదారు లేవనెత్తిన అభ్యంతరము ప్రతికూలముగానున్నది. మరియు, ప్రమాణ పత్రము తప్ప ఇతర పత్రములు లేవని తెలిపిన ఒకే అభ్యంతరము సరియైనది కాదు.

6. ఈ కారణములను బట్టి అప్పీలును స్వీకరించుటకు ఎలాంటి అంశములు లేవని అభిప్రాయము ఆ విధముగా ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు ప్రవేశదశలోనే కొట్టివేయబడెను.  ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

ఈ అప్పీల్ లో ఇతర పిటిషన్లు పెండింగ్ లో ఉంటే  అవి ముగించబడును.

న్యాయమూర్తి, ఎస్. రవి కుమార్,

తేదీ: 29-01-2015.